## క్లుప్తంగా

### విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**భువనగిరి :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని డీఐఈఓ రమణి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే ఇంటర్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాపిరెడ్డి, అధ్యాపకులు సుచిత్ర, ఎస్ఎస్ కుమార్, ఎం వెంకటేశం, కిష్టయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### 5కే రన్ టీ షర్ట్స్ విడుదల

**భువనగిరి :** ఈ నెల 25న యువ టీం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కే రన్‌కు సంబంధించిన టీ షర్ట్స్ ను బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు వేర్వేరుగా విడుదల చేశారు. కార్యక్రమంలో యువ టీం సభ్యులు కుసుమ సాయి, తేజ, పట్నం ప్రణయ్, దేశెట్టి సాయి చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**చౌటుప్పల్ :** విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆరెగూడెం సర్పంచ్ మునగాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ జాల మమతమల్లేష్, వైద్యుడు శిరిధర్, ప్రధానోపాధ్యాయులు బత్తుల దశరథ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కందాల రంగా రెడ్డికి నివాళి



చౌటుప్పల్ : రంగారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

**చౌటుప్పల్ :** మండల కేంద్రంతో పాటు పంతంగి, రెడ్డిబావి గ్రామాల్లో బుధవారం సీపీఎం నాయకుడు కందాల రంగారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ , గంగదేవి సైదులు, బండారు నర్సింహ, బూర్గు కృష్ణారెడ్డి, కందాల రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, దండ అరుణ్‌కుమార్, గోశిక స్వామి, నందగిరి వసంత, భీమిడి ప్రభాకర్‌రెడ్డి, అంతటి అశోక్, చీర్క సంజీవ రెడ్డి, ఆకుల ధర్మయ్య, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, దేప రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** అమరజీవి కందాల రంగారెడ్డి ఆశయసాధనకు ప్రతికార్యకర్త కృషిచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. రామన్నపేటలో బుధవారం రంగారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, వెంకటేశం, అంజయ్య, నరేందర్, జగతయ్య, హన్మంత్, సోములు, సత్యం, వెంకన్న, కాటమయ్య, గణేష్, యాదగిరి, భరత్, నవీన్ పాల్గొన్నారు.

### స్వపరిపాలన దినోత్సవం

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాపోలు అంజయ్య, ఉపాధ్యాయులు ఘనీరాం, క్రాంతి, విజయలక్ష్మీ, లింగ, స్వామి, వినోద, శ్రీను పాల్గొన్నారు. కొయ్యలగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రఘురామ్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, పావని, సుధారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి

**భువనగిరి :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం రాయగిరిలోని సహృదయ అనాథాశ్రమంలో వృద్ధులకు బీఆర్ఎస్ నాయకులు కుతాడి సురేష్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామ రాజేందర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, గంగాధర్, ఎండి అజీమ్, కోల్పుల కమలాకర్, యుగేందర్‌రెడ్డి, మంజుల, సురేష్‌గౌడ్, విజయ్, నవీన్, హరీష్, రాజు, కరీం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల్లేక నిలిచిన పనులు

- మోత్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో అసంపూర్తిగా కళా వేదిక, డైనింగ్‌హాల్ నిర్మాణాలు
- అవసరమైన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని వేడుకోలు



అసంపూర్తిగా ఉన్న కళా వేదిక



స్లాబ్ లెవల్‌లో నిలిచిన డైనింగ్ హాల్ పనులు

**మోత్కూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న కళా వేదిక, డైనింగ్ హాల్ నిర్మాణ పనులు నిధుల కొరతతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిర్మాణ పనులు నిలిచిపోయి ఆరేళ్లు గడుస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణం కోసం సుమారు ఏడేళ్ల క్రితం తన కోటా నిధుల నుంచి రూ.2.50 లక్షలను కేటాయించారు. కాగా సంబంధిత కాంట్రాక్టర్లు నామినేషన్లపై నిర్మాణం పనులను చేపట్టారు. పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణం పనులను పర్యవేక్షించారు. పాఠశాల ఆవరణలో చేపట్టిన కళా వేదిక ఫిల్లర్లు, స్లాబ్ నిర్మాణం పనులను ఆరేళ్ల క్రితమే పూర్తి చేశారు. ఇంకా సిమెంటు ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, వేదిక పైకి మెట్లు, సీలింగ్ డిజైన్, ఎలక్ట్రిఫికేషన్, ఫిల్లర్ల డిజైన్, పెయింటింగ్ తదితర పనులను పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకు గాను రూ.3 లక్షల నిధులు అవసరమని అధికారులు గుర్తించి నివేదిక పంపారు. కానీ ఇప్పటి వరకు ఆ నిధులు మంజూరు కాకపోవడంతో కళావేదిక అసంపూర్తిగానే దర్శనమిస్తోంది.

**అర్ధాంతరంగా నిలిచిన డైనింగ్‌హాల్**

పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి అప్పటి ఎమ్మెల్సీ పూల రవీందర్ పాఠశాల ఆవరణ డైనింగ్ హాల్ నిర్మాణం కోసం తన కోటా నుంచి రూ.3 లక్షల నిధులు కేటాయించారు. ఈ నిధులతో కేవలం ఫిల్లర్లు వేసి స్లాబ్ పనులు మాత్రమే పూర్తి చేశారు. నిధులు సరిపడకపోవడంతో డైనింగ్‌హాల్ నిర్మాణ పనులు సైతం అర్ధాంతరంగా నిలిచాయి. ఇంకా సిమెంటు, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉంది. దీంతో పాఠశాల ఆవరణలో ఉన్న పెద్ద పెద్ద చెట్ల కిందనే విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరుబయట మధ్యాహ్న భోజనం చేసే సమయంలో కోతులు వెంట పడుతున్నాయని.. చెట్టు పై నుంచి పిట్టలు రెట్టలు వేస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన కళా వేదిక, డైనింగ్ హాల్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

**నిలిచిన పనులు పూర్తిచేయాలి**



పాఠశాలలో అర్ధాంతరంగా నిలిచిన డైనింగ్ హాల్, కళా వేదిక పనులు పూర్తి చేయాలి. ఇందుకోసం జిల్లా విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి. అసంపూర్తి పనులతో విద్యార్థులకు ప్రయోజనం లేకుండా పోతుంది.

– బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు, మోత్కూరు

**అధికారుల దృష్టికి తీసుకెళ్లా**



అసంపూర్తిగా ఉన్న కళా వేదిక, డైనింగ్ హాల్ పనుల గురించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. మన బస్తీ–మన బడి కార్యక్రమం కింద పాఠశాలలో కొన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో కళా వేదిక, డైనింగ్ హాల్ నిర్మాణం పనులు ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

– తాదూరి అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తుర్కపల్లి : చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**తుర్కపల్లి:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రుస్తాపూర్ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీటీసీ బీకూనాయక్, ఎంపీటీసీ కరుణాకర్, మోహన్ బాబునాయక్, కరణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత**

**ఆలేరురూరల్ :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలోని నూతనంగా నిర్మించనున్న శ్రీసాయిబాబ ఆలయ భూమి పూజ కా ర్యక్రమమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజలు చే శారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యనర్సింహులు, కందుల శంకర్, పే రపు సిద్దులు, సూర్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**అయ్యప్ప ఆలయ పనులకు శంకుస్థాపన**

ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక క్యాంప్ కార్యాలయం ఎదుట హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు బుధవారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మాజీ సర్పంచ్ దాసీ సంతోష్, వెంకటేష్, బాలస్వామి, కౌన్సిలర్లు బేతిరా ములు, నర్సింహులు, వెంకటేష్, శ్రీకాంత్, పూల శ్రవణ్, సంపత్, శ్రీకాంత్, నాగరాజు, సిద్దులు పాల్గొన్నారు.

**గుండాల :** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బూర్జుబావి గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ జాతరలో ఆమె పాల్గొన్నారు. అమ్మ వారికి బోనం తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి రాధిక, ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు, జెడ్పీటీసీ లక్ష్మీరాములు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సంగి వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి, లింగస్వామి ఉన్నారు.

### పాఠశాలలపై చర్య తీసుకోవాలని వినతి

**భువనగిరి :** ప్రభుత్వం రద్దు చేసిన పేర్లతో చలామణి అవుతున్న ఈ టెక్నో పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ ఆధ్వర్యంలో బుధవారం డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ టెక్నో, కరికులమ్, ఒలంపియాడ్ అనే పేర్లను రద్దు చేసిన కొన్ని పాఠశాలలు ఆ పేర్లతో పేద విద్యార్థులను ఆకర్షింప చేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏబీవీపీ నగర కార్యదర్శి నల్లవెల్లి శివ, అమీలు కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంజయ్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## కనులపండువగా కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని దంతూర్ గ్రామంలోని శ్రీ బసవ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పార్వతీ, పరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులను అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దోటి కుమార్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, దేవాలయకమిటీ చైర్మన్ మన్నెం వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ బోదాసు శ్రీను, వైస్ చైర్మన్ కొత్త నర్సింహ, గంగదారి లక్ష్మణ్, బోదాసు చిన్న ఈదయ్య, పోలోజు సత్యనారాయణచారి, బాలరాజు, లింగస్వామి, రమేశ్, రవీందర్, ముత్యాలు, లింగస్వామి, పల్లెర్ల శంకరయ్య, వెంకటేశ్, మన్నె సత్తిరెడ్డి, జమ్ము శంకరయ్య, పాక నర్సింహ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కుంభం అనిల్‌కుమర్ రెడ్డి ప్రత్యేక పూజలు..**

కల్యాణ మహోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నేషనల్ లేబర్ బోర్డు డైరెక్టర్ దుండుగుల రాజ్యలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి ఆలయ కమిటీ చైర్మన్ మన్నెం వెంకట్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**భువనగిరి :** నల్లగొండ జిల్లాలో న్యాయవాది నారపాక సురేందర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం భువనగిరి కోర్టులో న్యాయవా దులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అ ధ్యక్షుడు కేశవరెడ్డి, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, ర మేష్ కుమార్, రవీందర్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** నల్లగొండలో విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ రామన్నపేటలో కోర్టులో న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధులు బహిష్కరించిన వారిలో ఐలా జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య ఉన్నారు.

## శ్మశానవాటిక సమస్య పరిష్కారానికి కృషిచేస్తా : ఎమ్మెల్యే



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ఊరచెరువు ప్రాంతంలో ఉన్న శ్మశానవాటిక సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఊరచెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్మశానవాటికలోకి వెళ్లేందుకు అవసరమైన రోడ్డు సౌకర్యాన్ని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బాబాషరీఫ్, నాగరాజు, మల్లేష్, లింగస్వామి, మాధవరెడ్డి, శ్రీనివాస్, బాలరాజు, వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ, రాంరెడ్డి, పరమేష్, స్వామి పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**

**ఆత్మకూరు(ఎం) :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో తోటకూర స్వామికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.35 వేల చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, పోరెడ్డి భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ, గొడ్డేటి శ్రీనివాస్, కొముురెల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

**తోట పవన్‌పై దాడి చేయడం తగదు**

**అడ్డగూడూరు :** యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం తగదని కాంగ్రెస్ జిల్లా నాయకుడు మారిశెట్టి మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను తట్టుకోలేక బీఆర్ఎస్ గుండాలు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు.

**మోత్కూరు :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం యూ త్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై అధికార బీఆర్ఎస్ పార్టీ గుండాలు చేసిన దాడిని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుల సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ**

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని కప్రాయిపల్లి గ్రామ సర్పంచ్ గోడశ్ల ప్రభాకర్‌తో పాటు మరో ముగ్గురిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై బుధవారం చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ సైదిరెడ్డి విచారణ చేపట్టారు. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

**ఆర్థికసాయం అందజేత**

**అడ్డగూడూరు :** మండల కేంద్రానికి చెందిన దాసరి సతీష్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బుధవారం పలువురు పరామర్శించారు. మై ఫ్రెండ్స్ 82 బ్యాచ్ రూ.58 వేలను, అదేవిధంగా 2006–07బ్యాచ్ మిత్రులు రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురాకుల హరి ప్రసాద్, అంజయ్య, లక్ష్మీనారాయణ, రాములు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**పద్మశాలీ సంఘం అధ్యక్షుడికి సన్మానం**

**రాజాపేట :** మండలంలోని రఘునాథపురం గ్రామం మార్కండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బల్ల నరహరిని బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, సభ్యులు సామల భాస్కర్, కటుకం శ్రీనివాస్, చెన్న బాలసిద్దులు, కటుకం సంతోష్, చిప్ప సుదర్శన్, భోగ గోవర్ధన్ పాల్గొన్నారు.

**అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు**

**రామన్నపేట :** అంకితభావంతో పనిచేస్తేనే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగి చంద్రకళ ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రకళను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎంపీఓ రాజు, ఏఈలు గాలయ్య, ప్రశాంత్‌రెడ్డి, జ్యోతి ఉన్నారు.

**పంట రుణాలు మాఫీ చేయాలి**

**మోత్కూరు :** లక్షలోపు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం దత్తప్పగూడెం గ్రామ శాఖ సమావేశం మామిడి పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణ, పిట్టల చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, దేవసరి వెంకన్న పాల్గొన్నారు.

**ఉపాధిహామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర**

**బొమ్మలరామారం :** ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భూక్యా రమేష్,నాగరాజు, ముక్కెర్ల పున్నమ్మ, మైలారం లక్ష్మి, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## భువనగిరి ఖిలాపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం



భువనగిరి : కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న హరిశంకర్ గౌడ్

**భువనగిరి:** వచ్చే ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజాగోస – బీజేపీ భరోసా శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు అడుగడుగునా ప్రజల్లో నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నా రు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీయే అన్నారు. వచ్చే ఎన్నికల్లో పైళ్ల శేఖర్‌రెడ్డి ఓటమి ఖాయమన్నారు. సమావేశంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ భువనగిరి అరవింద్, పార్టీ మండల అధ్యక్షుడు నల్లమాస శేఖర్‌గౌడ్, బుబ్బరి సురేష ఎంకర్ల రవి, దేవేందర్, ఉపేందర్, అనిల్, శంకర్, రాజు, రాము, భాను పాల్గొన్నారు.

**కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి**

**ఆలేరురూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయం ఎదుట ప్రజా గోస బీజేపి భరోసా కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒక దళిత ఎమ్మెల్యే చనిపోతే ప్రభుత్వం అధికార లాంచనాలతో అంత్యక్రియలు చేయకపోవడం దళితులను అవమాన పరిచినట్లే అన్నారు. కార్యక్రమంలో వడ్డెమాని కిషన్, అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీ నివాస్, అమృతం నర్సింహులు, సముద్రాల కల్పన, పాశికంటి సంపత్, బడుగు జహంగీర్, మహేష్, రాజు, సుభాష్, సందీప్, మురళి, దశరథ,మల్లయ్య, కృష్ణ, ఆనంద్, వెంకటయ్య, కీర్తి, భాస్కర్, అనిల్, వినిత్ పాల్గొన్నారు.

**రైతులను మోసం చేస్తున్న కేసీఆర్**

**యాదగిరిగుట్ట రూరల్:** మాయ మాటలతో సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని సాధువెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా గోస–బీజేపీ భరోసా, శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, మండల ఇన్‌చార్జ్ రచ్చ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కటకం మనోహర్, బల్ల యాదగిరి, మీస కళమ్మ, లోడె నవీన్ గౌడ్, ఈడెం రాజశేఖర్, గజం సంతోష్ పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం**

**గుండాల :** ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో బుధవారం ప్రజా గోస –బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప, మదన్‌మోహన్ రెడ్డి, పరమేశ్వర్, అంబదాస్, నరేష్, రమేష్, విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**బొమ్మలరామారం :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రంగా రామాగౌడ్, కొలను చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్‌గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, తిరుమల కృష్ణాగౌడ్, రవిశంకర్, గోపాల్, రాజయ్య, బుడిద రాజు గౌడ్, గణేష్, మహేష్ గౌడ్, కుమార్, గూలారి నర్సింహ, మెగావత్ రాజ్ కుమార్, రాజు, శేఖర్ గౌడ్ ,శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలి**

**చౌటుప్పల్ :** వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో బుధవారం జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ బాతరాజు సత్యం, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, ఓబీసీ నాయకులు పాలకూర్ల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, బోయ అంబేద్కర్, బూత్ అధ్యక్షులు బండ శేఖర్, శ్యామల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి**

**రాజాపేట :** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో పల్లె గోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షుడు గుర్రం విద్యాసాగర్, నాయకులు ఎంటీ రహిమత్, నాగేష్, శ్రీను, పాండు, కృష్ణ, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, నరేందర్, సత్యనారాయణ, పాండు, బాలరాజు, బాలకిషన్, ఉమేష్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



భువనగిరి : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

**భువనగిరి :** కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 21వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకరాలు డాక్టర్ స్వప్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి కాంచన, సురేష్, సాయి ప్రసన్న, సుగుణ, సబిత పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట:** మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పావనీ, హరీష్, పెంటయ్య, పద్మ, నరేష్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని ఎన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ పలుసం భిక్షం, అశ్వినికుమార్, చందస్విని, అరుణ, గీత, పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ చీర శ్రీశైలం , సర్పంచ్ బీమగాని రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, డాక్టర్ ముయాంక, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, బీమగాని మాధవి పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణకేంద్రంలో చేనేత డై హౌజ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ గుండు మధు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, చంద్రంయాదవ్, డాక్టర్ ఉమారాణి, లక్ష్మణ్‌బాబు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారగోని అంజయ్య, ఉపసర్పంచ్ గంగరాజు, ఎంపీటీసీ ఉపేంద్ర, ఎంపీడీఓ చంద్రమౌళి, ప్రవీణ్ పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండలంలోని అమ్మనబోలు గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కాటంగౌడ్, రేణుక తదితరులు ఉన్నారు.

### కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని ధర్నా



ధర్నా చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

**భువనగిరిటౌన్ :** కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి వెంకటేష్‌గౌడ్, కరుణం పద్మ, షకీల్, సాయినివాస్, వాహెద్, ఆమెర్, సోహైల్, రాకేష్, శ్రవణ్, నర్సింహ పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**బొమ్మలరామారం :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. వీరనారీ ఐలమ్మ వీరోచిత పోరాట చరిత్ర భావితరాలకు తెలిసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎడిజర్ల భూపాల్, భరత్ కుమార్, లింగం, అనిల్, బాలకృష్ణ, జంగయ్య, పాపులు,లింగయ్య పాల్గొన్నారు.

### ట్రినిటీ పాఠశాలలో స్కౌట్ డే వేడుకలు



విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో బుధవారం స్కౌట్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్స్ పిరమిడ్స్, వెల్‌కమ్ మార్చ్ ఫాస్టులలో విన్యాసాలు ప్రదర్శించారు. ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, పీఈ టీ ఇందు, అనూష పాల్గొన్నారు.

### శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన నాయకులు

**యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌గా నియామకమైన ఎమ్మెల్సీ బండా ప్రకాష్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రీశుడి లడ్డూ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కొలుపుల హరినాథ్, బాలయ్య, జాన్సీ, ఆంజనేయులు, శ్రీరాములు, అంజయ్య పాల్గొన్నారు.